09ATP27_09ATP27.qxd 23-01-2025 PM 10:53 Page 1



# సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన పయ్యావుల శ్రీనివాసులు

- ధర్మతేజకు మంజూరైన రూ.1,64,273 ఆర్థిక సాయం

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందిస్తున్న టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

ముఖ్యమంత్రి సహాయనిధి కింద (సీఎంఆర్ఎఫ్) మంజూరైన చెక్కును బాధితుడికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు అందజేశారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రాంనగర్ లోగల ఇంట్లో గురువారం ఆయన వజ్రకరూరు మండలం గడేహోతూరు గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన జి.ధర్మతేజకు మంజూరైన 1,64,273 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం బాధితులకు ఎప్పుడూ అండగా ఉంటుందని ఎవరూ అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గడేహోతూరు గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు వన్నూరుస్వామి పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచాలి

గుంతకల్లు, జనవరి 23నప్రభాతవార్త



మాట్లాడుతున్న టిసి నారాయణరెడ్డి

హంద్రీనీవా కాలువ వెడల్పు పెంచి నీటి సామర్థ్యాన్ని 40టిఎంసిలకు పెంచాలని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ మాజీ ఎగ్జిక్యూటీవ్ సభ్యులు టిసి నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా రైతాంగానికి హంద్రీనీవా ఒక వరం లాంటిదని నీటి సామర్థ్యం పెంచితే 3.50 లక్షల ఎకరాలకు సాగునీరుతో పాటు తాగునీరు అందుతుందన్నారు. జిల్లాలోని 36 మండలాల రైతులకు హంద్రీనీవా ద్వారా కృష్ణానది జలాలను మళ్లించాలన్నారు. కాలువ వెడల్పుకు 6700 కోట్లు అవసరమని ఇంజనీర్లు అంచనా వేస్తే కూటమి ప్రభుత్వం మాత్రం బడ్జెట్‌లో కేవలం 867 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని పేర్కొన్నారు. రైతులను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం కాలువ సామర్థ్యాన్ని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రమాదాల నివారణపై ఆటో డ్రైవర్లకు అవగాహన



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుంతకల్లు, జనవరి 23 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నీలం వెంకటరాజాబాబు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవిఐ మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోరాదన్నారు. మద్యం సేవించి వాహనం పడరాదన్నారు. లైసెన్స్ లేకుండా ఆటోలు నడపరాదన్నారు. ఆటోలకు ఎఫ్‌సి, ఇన్సూరెన్స్ ఖచ్చితంగా చేయించుకోవాలని సూచించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఉరవకొండలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టాన టీడీపీ నాయకులు



పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్దఇనం సందర్భంగా కేక్ కటింగ్ దృశ్యం

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త

రాష్ట్ర విద్య, మానవ వనరులు, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టి మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తండ్రి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకొని అతి పిన్న వయసులోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నారా లోకేష్ అనతికాలంలోనే అందరి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్న పార్టీను తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు యువగళం పాదయాత్ర నిర్వహించి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని అధికారంలోకి రాగానే వాటి పరిష్కారానికి దృష్టి సారిస్తున్నారన్నారు. పార్టీ కోటి సభ్యత్వ మైలురాయిని దాటడంలో నారా లోకేష్ కృషి ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, మాదినేని రామాంజినేయులు, రేగటి నాగరాజు, ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, దేవినేని పురుషోత్తం, సి.నాగేశ్వరరావు, యేళ్ల తిమ్మప్ప, పి.రాజేష్, నెట్టం రాంబాబు, వేల్పుల శ్రీనివాసులు, ఎ.ఖలంధర్, ఎం.రామాంజినేయులు, చేజాల ప్రభాకర్, పి.నిరంజన్‌గౌడ్, శంకర సుదర్శన్, ఎం.వరప్రసాద్, ఈడిగ వేణుగౌడ్, తాజుద్దీన్, పల్లా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 23 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో గురువారం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో టిడిపి

# హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీల నిర్మాణ పనులు చేపట్టాలి

- సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డి
- ఇంద్రావతి గ్రామంవద్ద హంద్రీనీవా కాలువ పరిశీలన



ఇంద్రావతి గ్రామంవద్ద హంద్రీనీవా కాలువను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఇంద్రావతి గ్రామంవద్ద అధ్వాన్నంగా తయారైన డిస్ట్రిబ్యూటరీ కాలువను గురువారం ఆయన పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్నరాయుడు తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేశవరెడ్డి



విలేఖరులతో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డి

విలేఖరులతో మాట్లాడుతూ హంద్రీనీవా లైనింగ్ పనులు కాకుండా కాలువను వెడల్పుచేసి డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల నిర్మాణాలను చేపట్టి ఆయకట్టుకు నీటిని అందించడంపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలన్నారు. హంద్రీనీవాతో జీబీసీను అనుసంధానించి కాలువకు నీటిని విడుదల చేయాలని కోరారు. జీబీసీ ఆధునికీకరణ పనులను పూర్తి చేసి గుంతకల్లు, ఆలూరు చివరి భూములకు కూడా సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలనా న్నరు. తుంగభద్ర జలాశయం నుండి జిల్లాకు కేటాయించిన నిఖర జలాలను వాడుకోవడానికి వీలుగా రాష్ట్ర సరిహద్దు నుండి ఆధునికీకరణ పనులు చేపట్టాలని, పీఏబీఆర్‌లో 11 టీఎంసీల నిలువ చేసుకోవాలన్నారు. సామూహిక బిందు సేద్యంను పునః ప్రారంభించి ఉరవకొండ నియోజకవర్గంలో 50వేల ఎకరాలకు సాగునీటిని అందించడానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, సీనియర్ నాయకులు పురిడి తిప్పయ్య, ఏఐవైఎఫ్ నాయకులు నవీన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# సమైక్యంగా అభివృద్ధిని సాధిద్దాం... డిఎల్‌డిఓ



సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌డిఓ జ్ఞానేశ్వరరావు

డి.హీరేహాళ్, జనవరి 23 ప్రభాతవార్త:

అభివృద్ధిని సాధించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమైక్యంగా సమాలోచనలతో ప్రణాళికబద్దంగా అభివృద్ధి పనులు చేపట్టి మండలాన్ని ప్రథమ స్థానంలలో నిలుపుదామని డిఎల్‌డిఓ జ్ఞానేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం డి.హీరేహాళ్ మండల ప్రజా పరిషత్



సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు

కార్యాలయంలో ఎంపిడిఓ దాస్‌నాయక్, ఎంపిపి మల్లాపురం పవిత్ర అధ్యక్షతన నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులకు సహాయ సహకారాలు అందించి అభివృద్ధిలో మండలంలో ప్రథమ స్థానంకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. గత సాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రతిపాధించిన అభివృద్ధి పనులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోపి 16పంచాయితీల పరిధిలో మంజూరైన 75సిసి రోడ్లను ప్రణాళికాబద్దంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలలో 64సీసీ రోడ్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. మరో 11సిసిరోడ్లు నిర్మాణంలో ఉన్నాయని, సకాలంలో పూర్తి చేయాలని ఆయన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులకు సూచిస్తూ ఇదే క్రమంలలో ఉపాధి హామీ నిదులతో పాటు లబ్దిదారుల బాగస్వామ్యంతో 54గొర్రెలు, పశువుల షెడ్లు మంజూరు కాగా 50పూర్త అయ్యాయని ఆయన తెలిపారు. సకాలంలలో పనులు పూర్తి కావడంతో డి.హీరేహాళ్ మండలం జిల్లాలో రెండవ స్థానంలో ఉందని, మరింత కష్టపడి తమనకున్న టార్గెట్ అభివృద్ధి పనులను పూర్తి చేయగలిగితే నూతన అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ జిల్లాలో మండలాన్ని ప్రథమ స్థానంలో నిలుపుకోవచ్చని ఆయన సమావేశంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. అధికారులు, ప్రజా ప్రతినిదులు సమన్వయంతో ప్రణిళికలు రూపొందించి మండల పరిధిలోని ఆయా పంచాయితీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిఎల్‌డిఓ చెప్పారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు గత మూడు నెలల పరిధిలో ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాలు గురించి మండల సాధారణ సర్వసభ్య సమూవేశంలో వివరించారు. ఈ సర్వసభ్య సమావేశానికి పాలనాధికారి బలరాంరావు, ఈఓఆర్డీ దయానంద, వైస్ ఎంపిపి లింగయ్య, ఎంపిటిసిలు, సర్పంచులు, ఆయాశాఖల అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటిశాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు చేశారు. భవిష్యత్తులో ఆయన ఉన్నత స్థాయి పదవులు అలంకరించాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ ఎంకె చౌదరి, న్యాయవాది సోమశేఖర్, కో ఆప్షన్ సభ్యులు కళ్యాణి, మాజీ పట్టణ కన్వీనర్ కోనంకి కృష్ణ, చికెన్ శీనా, రామకృష్ణ, జక్కలచెరువు ప్రతాప్, సరోజ, హెచ్ఎం రసూల్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

అగళి, జనవరి 23 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న జడ్పిటిసి

ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలను అగళి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. బస్టాండ్ ప్రాంతంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఒకరికొకరు స్వీట్లను తినిపించుకున్నారు. లోకేష్ అలుపెరుగని ధీరుడనిపార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో యువగళం పాదయాత్ర చేసి తెలుగుదేశం పార్టీ సత్తా చాటారని జడ్పిటిసి ఉమేష్, నాయకులు అన్నారు. దివంగత నందమూరి తారక రామారావు మనవడిగా, విజనరి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదర్శ పుత్రుడుగా వారిని మెప్పించే విధంగా పని చేస్తూ తెలుగు దేశం పార్టీ అభివృద్ధితోపాటు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, నాయకులు షౌకతలి, రవికుమార్, శివప్ప, జయరామ్, కరియన్న, మంజునాథ్, టి.పుడి రాజన్న, మారుతి, పుట్ట, శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గాయత్రి కాలనీ గ్రామంలో..** లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో టిపుడి రాజన్న, డాబా రంగప్ప, రామకృష్ణప్ప, మల్లికార్జున, శివకుమార్, దాసప్ప, తిప్పప్ప, ఆయకట్టు సంఘం అధ్యక్షులు మల్లిక, మంజునాథ్, ఎంజారి, దేవరాజు, భూతన్నలు రామాంజి తదితరులు పాల్గొని ఘనంగా జరుపుకున్నారు. గాయత్రి కాలనీలో జరిగిన లోకేష్ జన్మదిన వేడుకలకు జడ్పిటిసి ఉమేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేసి లోకేష్ గురించి వారి పనితీరును గురించి వివరించారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



సాముకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు..

బుక్కపట్నం జనవరి 23 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తేరు కూడలి నందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ యువగలం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో తనదైన ముద్ర వేసుకొని, కోటి సభ్యత్వాల నమోదులో రికార్డు సృష్టించిన వ్యక్తి నారా లోకేష్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి. వెంకటేష్‌ను సత్కరించిన పశుసంవర్ధక శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్

సేవలను కొనియాడిన అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. రజనీకుమారి



డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్‌ను సత్కరిస్తున్న పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎన్.రజనీకుమారి

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త

పశుసంవర్ధక శాఖ ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి. వెంకటేష్ ను ఆ శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. రజనీకుమారి గురువారం సత్కరించారు. పశుసంవర్ధకశాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా ఉరవకొండ డివిజన్లో విశిష్టసేవలు అందిస్తూ జాతీయపశుగణన, పశు ఆరోగ్య శిబిరాల నిర్వాహణ, పరిపాలన అంశాల్లో ఉరవకొండ డివిజన్‌ను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపినందుకుగాను డిడి డాక్టర్ జి.వెంకటేష్‌ను శాలువాకప్పి రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సత్కరించారు. రాబోవు రోజుల్లో కూడా అంతే ఉత్సాహంతో పనిచేసి ఉరవకొండ డివిజన్ ను అన్నింట అగ్రస్థానంలో ఉండేలా చూడాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.పి. వెంకటస్వామి, ఈఓ డిఎల్డిఏ డాక్టర్ టి.వి.సుధాకర్, అడిషనల్ ఏడి డాక్టర్ ఎన్. రామచంద్ర, ఏడీ ఉమామహేశ్వర సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం చిన్నారి తేజస్వినికి కొత్త జీవితం

విడపనకల్లు జనవరి 23 ప్రభాతవార్త :



చిన్నారి తేజస్విని పరీక్షిస్తున్న వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కార్యక్రమం మరో బాలిక జీవితంలో వెలుగు నింపింది. తాజాగా, రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం (ఱతీఱీరి) ద్వారా గుండె సమస్యను గుర్తించిన ఒక చిన్నారికి విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. పుట్టుకతో గుండెకు చిన్న రంధ్రం ఉన్న ఆ బాలికకు వైద్యులు సమర్థవంతంగా శస్త్రచికిత్స నిర్వహించి కొత్త జీవితం అందించారు. విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ద్వారా మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం - 9 (తిజూది9) లో స్క్రీనింగ్ సమయంలో చిన్నారి తేజస్విని యొక్క గుండె సమస్యను గుర్తించారు. అనంతరం వైద్యుడు అనంతపురం డీ.ఈ.ఐ.సి ( దీని.ది ) కి రెఫర్ చేశారు. ఆ తర్వాత, చిన్నారికి చికిత్స నిమిత్తం కిమ్స్ కడ్డల్స్ ఆసుపత్రి (కర్నూల్) లో ఈ నెల జనవరి 19 వ తేదినా శస్త్ర చికిత్స నిర్వహించారు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తయింది. ఆపరేషన్ అనంతరం తేజస్వినిని డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపించారు. ఆపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర గురువారం చిన్నారి తేజస్విని ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. చిన్నారి తేజస్వినికి ఆరోగ్యం మెరుగ్గా ఉందని నిర్ధారించారు. తల్లిదండ్రులు మల్లికార్జున, శిరీష ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "గురువులాంటి వైద్యుల సహకారం మరియు ప్రభుత్వ మద్దతు వల్ల మా బిడ్డకు ప్రాణం దక్కిందన్నారు." డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్ నిర్వహించబడినందుకు ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# బడి పిల్లల మధ్య నారా లోకేష్ బర్త్‌డే వేడుకలు

-4 నుండి 10వ తరగతి వరకు వందలాది మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ -బూదిలి హైస్కూల్‌లో టిడిపి మండల నేతల ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు

గోరంట్ల, జనవరి 23 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా, ఐటి శాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా గోరంట్ల మండలంలోని బూదిలి ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం గోరంట్ల మండల



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గోరంట్ల మండలం బూదిలి పంచాయతీ కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో వందలాది మంది విద్యార్థులకు టిడిపి నాయకులు పుస్తకాలు పంపిణీ చేశారు. గోరంట్ల మండల టిడిపి కన్వీనర్ సోమశేఖర్ నేతృత్వంలో మండల నాయకులు బాలకృష్ణచౌదరి, నరేష్, ఉత్తమరెడ్డి, పచ్చ అశోక్, అచ్యుత్, నిమ్మల శ్రీధర్, సర్పంచు నరసింహమూర్తి, సుబ్బారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, నియోజకవర్గం కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, స్థానిక నాయకులు గంధం బాలాజీ, ఈడిగ రవి, కుమార్, డీలర్ ఆదినారాయణ, లక్ష్మీపతి, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, బ్రహ్మాచారి, కావేరి, నాగమణిలతో పాటు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుమారుడు రాష్ట్రమంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ప్రభుత్వ విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఆనందంగా వుందన్నారు. దాదాపు 400 మంది విద్యార్థులకు పార్టీ తరుపున పుస్తకాలు పంపిణీ చేయడం మంచి పరిణామమన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన జన్మదిన వేడుక కేక్‌ను కట్ చేసి నాయకులు సంబరాలు చేపట్టారు. అనంతరం హైస్కూల్‌లోని నాల్గవ తరగతి నుండి 10వతరగతి వరకు గత దాదాపు 400 మంది విద్యార్థులకు నోటుపుస్తకాలను అందచేసి తమ నాయకుడు లోకేష్ మీద వున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, కిషోర్‌రాయల్, చుండూరు బాలకృష్ణ, వాల్మీకి సోమశేఖర్, శ్రీనివాస్‌నాయక్, షణ్ముఖనాయక్, లక్ష్మీరాంరనాయక్, బొబ్బిలి రాము, లక్ష్మీనరసప్ప, రంగయ్య, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, డీలర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో బదిలీ అధికారికి ఘనసన్మానం



ఆర్‌ఐని సన్మానిస్తున్న తహశీల్దార్ బృందం

గోరంట్ల, జనవరి 23 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో గత కొంతకాలంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సోమశేఖర్‌రెడ్డి సాధారణ బదిలీల్లో భాగంగా మడకశిరకు బదిలీ అయ్యారు. వీడ్కోలు సమావేశంలో భాగంగా గురువారం స్థానిక తహశీల్దార్ మారుతిప్రసాద్ తన చాంబర్‌లో కార్యాలయం సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి శాలువాలు, పూలమాలలతో సన్మానించి మెమొంటో అందచేసి సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన గోరంట్ల నుండి మడకశిరకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో గురువారం కార్యాలయంలో రిలీవ్ అవుతున్న నేపథ్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

# సిఎంఏలో టేకులోడు బిసి గురుకుల విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చేపిన విద్యార్థులు పి.లీలావతి, డి.అక్షయ, కె.త్రిష

చిలమత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త

సర్టిఫైడ్ మేనేజ్మెంట్ ఎకౌంటెన్సీ (సిఎంఏ) ఫౌండేషన్ పరీక్షల్లో టేకులోడు ఎంజెపిఏపిబిసిడబ్ల్యుఆర్ గురుకుల జూనియర్ బాలికల కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రాష్ట్రంలోని 18 బిసి గురుకులాల నుండి 104 మంది విద్యార్థులు హాజరు కాగా 97 మంది ఉత్తీర్ణత సాధించగా టేకులోడు ఎంజెపిఏపిబిసిడబ్ల్యుఆర్ గురుకుల జూనియర్ బాలికల కళాశాల విద్యార్థులు 34 మందికి గాను 30 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో పి.లీలావతి 165/200, డి.అక్షయ 162/200, కె.త్రిష 158/200 మార్కులు సాధించి ఆల్ ఇండియాలో 8, 10, 14 స్థానాల్లో నిలిచారు. వీరికి నెల్లూరుకు చెందిన రావూస్ విద్యాసంస్థతో ఉచితంగా ఆన్‌లైన్ ద్వారా శిక్షణ అందించారు. విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంపై ప్రధానాయార్చులు శోభారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# బొల్లనగుడ్డం గ్రామ మరిబసప్పగౌడకి నివాళులర్పించిన... కాపు

బొమ్మనహల్, జనవరి 23 ప్రభాతవార్త

బొమ్మనహల్ మండలం బొల్లనగుడ్డం గ్రామ ఎంపీటీసీ వీరన్న గౌడ గారి మామ,మరిబసప్ప గౌడ నిన్నటి రోజు లింగైక్యం అయ్యారు. ఈ విషయం తెలిసి మాజీ శాసనసభ్యులు కాపు రామచంద్రా రెడ్డి ఈ ఉదయాన బొల్లనగుడ్డంలో వారి స్వగృహానికి వెళ్ళి కీర్తిశేషులు మరిబసప్ప కి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

06ATP27_06ATP27.qxd 23-01-2025 PM 10:50 Page 1



# తోటి వారికి సహాయ పడే గుణం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి సిస్టర్ అన్నే ఫెర్రర్

## - ముగిసిన అల్ట్రా మారథాన్ రన్









బత్తలపల్లిలో మారథాన్ రన్లో పాల్గొన్న స్పెయిన్, ఇండియా దేశస్థులు , సమావేశంలో మాట్లాడుతున్న సిస్టర్ అన్నే ఫెర్రర్ ,జువాన్ మానువెల్

**బత్తలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త**

తోటి వారికి సహాయపడే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకున్నప్పుడే సమాజంలో మానవత్వం మిగులుతుందని ఆర్డీటి అసోషియేట్ డైరెక్టర్ సిస్టర్ అన్నే ఫెర్రర్ పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ రిలే అల్ట్రా మారథాన్ పరుగు ముగింపు సమావేశంకు ఆర్డీటి చైర్మన్ తిప్పేస్వామి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా అన్నేఫెర్రర్, మహిళా సాధికారిత డైరెక్టర్ విశాలా ఫెర్రర్, మారథాన్ రన్ పౌండర్ జువాన్ మానువెల్, స్పెయిన్లో ఆర్డీటి నిర్వాహకురాలు మయూనెలూథ్లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో మనం వింటున్నాం. చాలా చోట్ల కొన్ని ఆందోళనలు, యుద్ధాలు వింటున్నామని, ఇప్పుడు మంచి అనేది బయటకురావడానికి సమయం వచ్చిందన్నారు. ఇది చాలా ముఖ్యమైనదని ఎందుకంటే మామూలుగా ఒక్కొక్కరం ఒక చోట ఉంచామని, ఇది మనందరం ఐక్యమత్యంగా కలిసి ఉండటానికి ఇది ఒక మంచి తరుణమన్నారు. జిల్లాలో మారథాన్ వల్ల సంతోషం వచ్చిందన్నారు. మనందరం కలిసికట్టుగా స్పెయిన్ లో ఉన్నవారు, ఇండియాలో ఉన్నవారు దీని కోసం ప్రయత్నం చేద్దామన్నారు. రెండు రోజుల క్రితం సమావేశంలో స్పెయిన్ దేశస్థులు ఒకరు ఇది కొనసాగించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించినట్లు వివరించారు. మన జీవితంలో ఏదైతే ఆ. సంతోషం, మార్పును కొనసాగించేందుకు కోరుకుంటున్నామో జువాన్ మానువెల్ ఎంచుకున్న మారథాన్ చాలా ఉపయోగపడుతోందన్నారు. దాతలతో పాటు లబ్దిపొందుతున్న వారు. ప్రజలు ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలన్నారు. అల్ట్రా మారథాన్ పరుగును జిల్లాలో చేపడుతున్న జువాన్ మానువెలును అభినందించాల్సిందేనన్నారు. ఇది ఇలాగే 20, 30 సంవత్సరాలు కొనసాగిస్తాడన్నారు. వచ్చే మారథాన్ను ఎలా. చేయాలనే విషయమై ఆలోచిస్తున్నామన్నారు. భవిష్యత్లో కూడా ముందుకు పోవడానికి ఒక ఈ మారథాన్ వెంకటాద్రిపల్లి నుంచి 22వ తేదీన స్పానిస్, ఇండియా దేశాలకు చెందిన బృందం సభ్యులు 120 మందితో పాటు జిల్లా వాసులు మారథాన్ రన్ చేపట్టినారు. మారథాన్ బత్తలపల్లి మండలంలోని ఈదుల ముష్టూరు వద్దకు చేరుకోగానే దారి పొడవునా ప్రజలు, ఆర్డీటి సిబ్బంది ఘన స్వాగతం పలికి, అభినందనలు వెల్లివిరిసాయి. రాఘవంపల్లి, బత్తలపల్లి గ్రామాల ప్రజలు రోడ్లపైకి చేరుకుని స్వాగతం పలికారు. బత్తలపల్లిలోకి రాగానే బాలుర, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు రోడ్డుకిరువైపులా నిలబడి స్వాగతం, పలికారు. ఆర్డీటి సిబ్బంది ప్రతి ఒక్కరూ మారథాన్ విజయవంతం చేసేందుకు తమ వంతు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ సీబా, సంస్థ డైరెక్టర్లు సాగరమూర్తి, రాజశేఖర్రెడ్డి, సాయిక్రిష్ణ, దాదా. భాస్కర్రెడ్డి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, రీజనల్ డైరెక్టర్ ప్రమీల కుమారి, రామేశ్వరి, ఏటిఎల్ రుక్మాంగద, సంజీవరెడ్డి, క్రిష్ణ. బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రి సిబ్బందితో పాటు ఆర్డీటి సిబ్బంది, స్పానిస్ బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్లు తమ సిబ్బందితో బందోబస్తు పర్యవేక్షించారు.

# లైన్‌మెన్ మృతికి జడ్పిటిసి నివాళులు

**అగళి, జనవరి 23 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న జడ్పిటిసి

మండల పరిధిలోని రామనపల్లి విద్యుత్‌శాఖ లైన్‌మెన్‌గా పని చేస్తున్న శివకుమార్ ఉన్నఫలంగా విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న జడ్పిటిసి ఉమేష్, తెలుగుదేశం నాయకులు మృతుని భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. సత్వరమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి మృతుని కుటుంబానికి న్యాయం చేయడంతోపాటు మృతికి కారణమైన, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆపరేటర్‌పై చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ ఏడిని ఆదేశించారు. ఇతని మృతికి ప్రగాఢ సానుభూతిని తెలపడంతోపాటు అతని ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వీరి వెంట సింగిల్ విండో మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ టిడిపి నాయకులు ఉన్నారు.

# ఈ పంట నమోదుపై తనిఖీ

**అగళి, జనవరి 23 ప్రభాతవార్త**



తనిఖీ చేస్తున్న ఏఓ

మండల పరిధిలోని పి.బ్యాడిగెర, అగళి, ఆర్‌జి పల్లి, రైతు సేవా కేంద్రం పరిధిలో మండల వ్యవసాయ అధికారి ఈ పంట నమోదుపై సూపర్ చెక్ తనిఖీ చేయడం జరిగింది. రైతులు ఏ పంటలు సాగు చేశారు, సర్వే నెంబర్లు, ఎన్ని ఎకరాలు సాగు చేశారు అన్న విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంకా ఎవరైనా నమోదు చేయకుంటే వెంటనే ఆయా పంచాయితీ పరిధిలోని రైతు సేవా కేంద్రం అధికారులను సంప్రదించాల్సిందిగా ఏఓ తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కేజీబీవీలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## - విద్యార్థులకు పుస్తకాల పంపిణి

**సోమందేపల్లి జనవరి 23 ప్రభాతవార్త**



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలం మండల పరిధి లోని పాపిరెడ్డి పల్లి వద్ద ఉన్న కే జీ బీ వీ పాఠశాలలో టిడి పి నాయకులు ఘనం గా నిర్వహించారు. గురువారం కేజీబివి లో విద్యార్థినీల నడుమ కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విద్యార్థినీలకు పుస్తకాలు, పెన్నులు అందజేసారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరేక్టర్ డివి ఆంజనేయులు,మాజి జెడ్పిటిసి వెంకటరమన,పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి,తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సిసి హరి,ఎంఈఓ ఆంజనే యులు నాయక్,తేదేపా మండల కార్యదర్శి సూర్యనారాయణ, మాగెచెరువు సర్పంచు నరసింహులు,చాకార్లపల్లి శ్రీరాములు,డిలరు బాలు,రంగన గోపాల్,గట్టు మహేంద్ర,మాజి ఏంపిటిసి కిష్ట,మద్దిలేటి,బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

# చింతచెట్ల వేలంపాట

**అమరాపురం జనవరి 23 ప్రభాతవార్త**



వేలంపాట దృశ్యం

మండల పరిధి లో మద్దనకుంట గ్రామపంచాయతీ కార్యాలయం నందు గురువారం చింత చెట్లపల సాయం వేలం పాటను ఈ ఓ ఆర్ డి నాగ ముని ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ గోవిందప్ప, గ్రామ కార్యదర్శి జీవరత్నంసమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దనకుంట గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తికి 40 వేల రూపాయలకు చింత చెట్ల ఫల సాయం వేలంపాట ద్వారా దక్కినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఈరన్న, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు, పంచాయతీ టీడీపీ కన్వీనర్ యంజారప్ప, మాజీ సర్పంచ్ శకునప్ప, పుల్లికుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి...

**ధర్మవరం రూరల్ జనవరి 23 ప్రభాతవార్త**



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి ముస్తఫా

మండల పరిధిలోని నాగలూరు గ్రామంలో వేరుశనగ పంట పొలాలను గురువారం వ్యవసాయ అధికారి ముస్తఫా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ఏ సమయంలో ఏ విధంగా మందును పిచికారి చేయాలో రైతులకు సూచనలు అందించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వేరుశనగ పంట లో మచ్చ తెగులు లేత దశలో ఆకుమచ్చ ఆశించిన పైరుకు సాఫ్(కార్బండజిమ్ 12 +మ్యాంకొజెబ్63 ) రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి వేపిచికారి చేయాలని సూచించడం జరిగింది అలాగే ముదురుదశలో ఉన్న వేరుశనగ పంటకు మచ్చ తెగులు నివారణ కోసం అజాక్సి స్ట్రోబిన్ 11 +టుబుకొనజోల్ 18.3 రెండు యం. యల్. లీటరు నీటికి కలుపుకుని పిచికారి చేయాలని పూత దశలో ఉన్న వేరుశనగ పంటకు 200 కేజీలు జిప్సం వేయాలని దీనివలన వేరుశనగకాయ నాణ్యత పెరిగి నూనె శాతం వృద్ధి చెందుతుందని తెలిపారు కందులు కొనుగోలు: మద్దతు ధర రూ 7550/ లేదా మార్కెట్ ధరతో ప్రభుత్వం కందులు కొనుగోలు చేసే కార్యక్రమం జరుగుతోంది. కంది సాగు చేసిన రైతులందరూ రైతు సేవ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో రైతులు తో పాటు గ్రామ ఉద్యాన సహాయకుడు సాయి చరిత్ పాల్గొన్నారు

# రహదారి భద్రత మనందరి బాధ్యత.,

## వాహనదారులు రహదారి భద్రత పాటించండి.. ధర్మవరం డిఎస్పి. హేమంత్ కుమార్..

**చెన్నేకొత్తపల్లి,జనవరి 23 ప్రభాతవార్త**



ర్యాలీగా వెళుతున్న దృశ్యం



మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం.

వాహనదారులు జాతీయ రహదారి భద్రత పాటించాలని, రహదారి భద్రత మనందరి బాధ్యత అని ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ అన్నారు, రోడ్డు భద్రతా వారోత్సవాలో, భాగంగా, ధర్మవరం డిఎస్పి ఆదేశాల మేరకు, రామగిరి సిఐ సూచనలతో, చెన్నె కొత్తపల్లి ఎస్సై, నత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన, చెన్నై కొత్తపల్లి,యందు, జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు నిర్వహించారు, రహదారి భద్రత మహోత్సవాల్లో చెన్నై కొత్తపల్లి జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ విద్యార్థులతో కలసి, గ్రామంలోని ప్రధాన రహదారులు గుండా, బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లారు, అక్కడ మనోహరంగా ఏర్పడి, జాతీయ రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా, డిఎస్పి మాట్లాడుతూ, వాహనాలు నడిపేట పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు, హెల్మెట్, లేకుండా, వాహనం నడపకూడదని, ద్విచక్ర వాహనంలో ముగ్గురు వ్యక్తులు ప్రయాణించకూడదని అన్నారు, నాలుగు చక్రాల వాహనదారు లు,సీటు బెల్టు లేకుండా ప్రయాణం ప్రమాదమని హెచ్చరించారు. అతివేగంగా వాహనాలు నడపరాదన్నారు,సెల్ ఫోన్, మాట్లాడుతూ, డ్రయివింగ్ చాలా ప్రమాదమని,అన్నారు, మద్యం సేవించి వాహనాలు నడితే ఆరు నెలలు జైలు శిక్ష తప్పదని అన్నారు, కార్యక్రమంలో, రామగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్, వి శ్రీధర్, చెన్నై కొత్తపల్లి ఎస్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అమరాపురం జనవరి 23ప్రభాతవార్త**



విద్యుత్ ఏఈ దృశ్యం

మండలంలోని అమరాపురం, హేమావతి, తమ్మడేపల్లి, వలస 133/11సబ్ స్టేషన్ ల పరిధిలోనిగ్రామాలలో శుక్రవారం ఉదయం 1030గంటల నుండి 2గంటల వరకు విద్యుత్ మరమ్మతుల కారణంగా సప్లై నిలిపివేయబడునని అమరాపురం విద్యుత్ ఏఈ సిద్దేశ్వర తెలిపారు.కావునా వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం -మంత్రి సవిత



ద్విచక్ర వాహనదారునికి హెల్మెట్ ధరిస్తున్న మంత్రి సవిత

**పెనుకొండ జనవరి 23 ప్రభాతవార్త**

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత,జౌళి శాఖా మంత్రి సంజీవరెడ్డి గారి సవిత అన్నారు రవాణా శాఖా అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని ప్రసంగించారు. వాహనాలు నడిపేటపుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు లేకుండా,త్రిబుల్ రైడ్, వాహనదారులుసీటు బెల్టు లేకుండా ప్రయాణం ప్రమాదమని హెచ్చరించారు. రోజు రోజుకు రోడ్డు ప్రమాదాలవలన ఏన్నో ప్రాణాలు పోతున్నాయని,సెల్ ఫోన్ డ్రయివింగ్ చాలా ప్రమాదమని,ప్రతి ఒక్క వాహనదారుడు ఇది గమనించి మీ కుటుంబాలతో సంతోషంగ ఉండాలన్నారు, అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించి తదనంతరం ఎన్టీఆర్ సర్కిల్లో మానవహారం నిర్వహించారుకార్యక్రమంలో డి టి ఓ కరుణ సాగర్ సిఐ రాఘవన్ ఎంవిఐ జయశ్రీ,ఎఎంవిఐ ఉదయ్ కుమార్ నాయుడు,యస్ ఐ వెంకటేశ్వర్లు,పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గోన్నారు.

# ఏరియా ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..!



వైద్యులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే రాజు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ,

**మడకశిర టౌన్ జనవరి 23 ప్రభాతవార్త**

ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలను పొందాలని ఎంఎల్ఎరాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు వైద్య,ఆరోగ్యసిబ్బందికి సూచించారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్బి విశ్రాంతిభవనంలో ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ నిర్వహించిన ఆసుపత్రి అభివద్ధి కమిటీ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీఎమ్మెల్సీ గుండుమలతిప్పే స్వామిలు మాట్లాడుతు: ఏరియా ఆసుపత్రిలో ప్రధానమైన తదితర సమస్యలపై ఆరా తీశారు.వైద్య సేవలపై వైద్యులను వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆసుపత్రి సిబ్బంది పలు ప్రతి పాదనలను కమిటీ దష్టికి తీసుకురాగా వాటిని ఆమోదించారు. ఆసుపత్రికి సంబంధించి పలు సమస్యలపై వారు చర్చిం చారు. సమా వేశంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శశిరేఖ, ఆర్ ఎం ఓ దివాకర్, డాక్టర్ సురేఖ దేవి,డాక్టర్ అనూష, ప్రభాకర్ నాయుడు, డాక్టర్ అనిల్ భార్గవ్, కాశీ విశ్వనాథ్, అమర్నాథ్, సతీష్ రెడ్డి, జంషీర్ ఖీఆసుపత్రి మెంబర్లు అశ్వతప్ప,డాక్టర్ కృష్ణమూర్తి, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం

**విడపనకల్లు జనవరి 23 ప్రభాత వార్త :**



మాదక ద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని హావళిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిన్న గౌస్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సామాజిక నష్టాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా సిఐ చిన్న గౌస్ మాట్లాడుతూ, యువత మాదక ద్రవ్యాలకు బలయ్యే పరిస్థితులను నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలన్నారు. విద్యార్థు లకు క్రమశిక్షణతో పాటు మంచి అభిరుచులను పెంపొందించుకోవాలని, తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా, ఆర్థిక నేరాల గురించి అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఆర్థిక మోసాలు పై అవగాహన పెంచేందుకు ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్‌ను పాఠశాల సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ క్యాలెండర్ ద్వారా ఆర్థికమోసాలు ఎలా జరుగుతాయి, వాటిని ఎలా గుర్తించి నివారించాలి అనే వివరాలతో కూడిన క్యాలెండర్‌ను ఉపాధ్యాయులకు అందించారు. పాల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ మురా హరి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరం ఉండేలా ప్రోత్సహిస్తున్నాం. అదేవిధంగా, జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు ఆర్థిక నేరాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడంకోసం ఈక్యాలెండర్‌ను పంపిణీ చేస్తున్నాం అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తును రక్షించే దిశగా మనందరం కలిసి పనిచేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ జన్మదిన సందర్భంగా అన్నదానం



అన్నదానం చేస్తున్న తెలుగుదేశం నాయకులు

**పుట్టపర్తి రూరల్ జనవరి 23 ప్రభాతవార్త**

పుట్టపర్తి మండల పరిధిలోని ప్రశాంతి గ్రామం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా లోకేష్ జన్మదిన సందర్భంగా గురువారం తెలుగుదేశం నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకుడు రాష్ట్ర విద్యాశాఖ ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. తొలుత తెలుగుదేశం పార్టీకార్యాలయంలో జన్మదినసందర్భంగా కేకుకోసి పంచిపెట్టారు. అనంతరం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో రూ.83.31 లక్షలతో మరమ్మతులు

## -ఉరవకొండ డివిజన్‌లోని 6 వసతి గృహాల్లో కొనసాగుతున్న పనులు

**ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త**





మరమ్మతులు జరుగుతున్న ఉరవకొండ పట్టణంలో కళాశాల బాలుర వసతిగృహం, ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూఓ కె.రామ్మోహన్

చాలా కాలంగా సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న సాంఘిక సంక్షేమ వసతిగృహాల రూపురేఖలు మారనున్నాయి. వసతి గృహాల్లో వివిధ మరమ్మతు పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. దీంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించనుంది. సాంఘిక సంక్షేమశాఖ ఉరవకొండ డివిజన్‌లో 10 సంక్షేమ వసతి గృహాలు ఉండగా ప్రస్తుతం 6 వసతిగృహాల్లో 83.31 లక్షల రూపాయల నిధులతో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే..ఉరవకొండ పట్టణంలోని బాలుర వసతిగృహం-2 లో 12 లక్షల రూపాయల వ్యయంతో, బాలికల వసతిగృహం-2లో 17.50 లక్షల రూపాయల వ్యయంతో బాలికల వసతిగృహం-1లో 17.50 లక్షల రూపాయల వ్యయంతో, కళాశాల బాలుర వసతిగృహంలో 16 లక్షల రూపాయలతో, వజ్రకరూరు మండలం చాబాలగ్రామంలోని బాలుర వసతి గృహంలో 6.70 లక్షల రూపాయల వ్యయంతో కొనకొండ్ల గ్రామంలో ని బాలుర వసతిగృహంలో 13.61 లక్షల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయి. పట్టణంలోని కళాశాల బాలికల వసతిగృహంలో ప్రైవేటు అద్దె భవనంలో నడుస్తుండటంతో ఆవసతి గృహానికి, వజ్రకరూరు, డి.హీరేహాల్‌లోని బాలుర వసతిగృహాల మరమ్మత్తులకు నిధులు మంజూరు కావాల్సి ఉంది. కాగా ఉరవకొండ మండలంలోని రాకెట్ల గ్రామంలోని బాలుర వసతిగృహం మరమ్మతులు గత ఏడాదే 10.75 లక్షల రూపాయల వ్యయంతో డిసెంబర్ ఆఖరు నాటికే పనులు పూర్తీ అయ్యాయి. వసతి గృహాల్లో ఫ్లోరింగ్, పైకప్పు, మరుగుదొడ్లు, తాగునీటి పైప్‌లైన్లు, ట్యాంకులు ఇతరత్రా మరమ్మతులు కొనసాగుతుండగా విద్యార్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని లేకపోతే మరమ్మతులు మూన్నాళ్ళ ముచ్చటగా మారే అవకాశం ఉంటుందని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు.

**ఈనెలాఖరు నాటికి పనులన్నీ పూర్తీ కావాలి :** సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో జరుగుతున్న మరమ్మతు పనులు ఈనెలాఖరులోగా పూర్తీ కావాలని ఈ మేరకు సాంఘిక సంక్షేమశాఖ ఉన్నతాధికారుల నుండి కచ్చితమైన ఆదేశాలు ఉన్నాయని ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూఓ కె.రామ్మోహన్ అన్నారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రాబోవు రోజుల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జరిగేలా పర్యవేక్షిస్తున్నామన్నారు. వజ్రకరూరు, డి.హీరేహాల్ గ్రామాల్లోని బాలుర వసతిగృహాల మరమ్మతులకు అతి త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయని ఏఎస్‌డబ్ల్యూఓ వివరించారు.

# ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి ఫోటోలు లేకుండా బ్యానర్ ఏర్పాటుపై టీడీపీ ఆందోళన..!

## - మార్క్‌ఫెడ్, పీఏసీఎస్, వ్యవసాయశాఖల అధికారులను నిలదీసిన నాయకులు - మంత్రి పయ్యావుల కేశవ్ ఫోటోతో బ్యానర్ ఏర్పాటుతో సద్దుమణిగిన వివాదం

**ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి ఫోటోలు లేకుండా బ్యానర్ ఏర్పాటు చేయడంపై అధికారులను నిలదీస్తున్న టీడీపీ నాయకులు



కొత్తగా అప్పటికప్పుడు తయారు చేయించుకొచ్చిన బ్యానర్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

కందుల కొనగోలు కేంద్రం ప్రారంభోత్సవ సభా కార్యక్రమంలో ఏర్పాటు చేసిన బ్యానర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఫోటోలు, పేర్లు లేకపోవడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు. జిల్లాలోనే తొలి కందుల కొనగోలు కేంద్రం ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో స్థానిక పీఏసీఎస్ ద్వారా ఏర్పాటుకాగా గురువారం జరిగిన ప్రారంభోత్సవానికి జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. అయితే మార్క్‌ఫెడ్ అధికారులు స్టేజీలో ఏర్పాటు చేసిన బ్యానర్‌లో ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి ఫోటోలు, పేర్లు లేకుండా కేవలం కందుల కొనగోలుకు సంబంధించి నియమ నిబంధనలు వివరాలు కల్గిన బ్యానర్‌ను కట్టారు. దీంతో కోపోద్రిక్తులైన తెలుగుదేశం పార్టీ నాయకులు ఇది రాష్ట్ర ఆర్థిక మంత్రి సొంత నియోజకవర్గమని విస్మరించడం ఏంటని ఇలా ఎలా నిర్లక్ష్యంగా బ్యానర్ ఏర్పాటు చేస్తారని మార్క్‌ఫెడ్ డీయం పెన్నేశ్వరి, ఏవో శుభకర్, పీఏసీఎస్ సీఈఓ మహమ్మద్ గౌస్‌లను నిలదీయగా అక్కడ కొద్దిసేపు గంధరగోల పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో తహశీల్దార్ మహబూబ్‌బాషా కలుగజేసుకొని మార్క్‌ఫెడ్ అధికారులు ఏర్పాటు చేసిన ఫోటోలు, పేర్లులేని బ్యానర్‌ను తొలగించి అప్పటికప్పుడే సిబ్బందిని పురమాయించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మల ఫోటోలతో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్న జాయింట్ కలెక్టర్ స్వాగతం పలుకుతూ బ్యానర్ ప్రింట్ చేయించుకొని వచ్చి అక్కడ కట్టడంతో వివాదం సద్దు మణిగింది. ఈ ఆందోళన కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, మాదినేని రామాంజినేయులు, రేగటి నాగరాజు, ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, దేవినేని పురుషోత్తం, సి.నాగేశ్వరరావు, యేళ్ల తిమ్మప్ప, పి.రాజేష్, నెట్టం రాంబాబు, ఎ.ఖలంధర్, ఎం.రామాంజినేయులు, కౌకుంట్ల రవి, శంకర సుదర్శన్, ఎం.వరప్రసాద్, పెద్దముష్టూరు రామకృష్ణ, ఇంద్రావతి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మంజుల మునుస్వామి

**గుంతకల్లు, జనవరి 23 ప్రభాతవార్త**



మంజుల మునుస్వామి

వడ్డెర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన మంజుల మునుస్వామి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ అధ్యక్షులు దేవళ్ల మురళీతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకం వుంచి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ఆయన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

07ATP08_07ATP08.qxd 23-01-2025 PM 10:52 Page 1



## గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, జనవరి 23 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలంలోని ఊరుచింతల, తలారిచెరువు, సజ్జలదిన్నె గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సత్వరమే ఆయా సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, పోలీసు అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు




సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, జనవరి 23 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని విజన్ విద్యాసంస్థలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మీ రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అనే నినాదంతో యుద్ధ ఖైదీలను, తోటకూలీలను ఉత్తేజపరిచి భారత జాతీయ సైన్యం ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్‌ను స్థాపించి అంగ్లేయులను ధీటుగా ఎదుర్కొన్న గొప్ప ధైర్యశాలి, గాంధీ సిద్ధాంతాలతో విభేదించినా జర్మనీ, జపాన్ వంటి దేశాలను భారతదేశ స్వాతంత్ర్య సాధనకు మద్దతు కూడబలికి దౌత్య సంబంధాలు మెరుగు పడడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని విజన్ కరస్పాండెంట్ విశ్వనాథ్ విద్యార్థులకు ఉద్బోదించారు.

## నూతన తరగతి గదులు ప్రారంభం



నూతన తరగతి గదులను ప్రారంభిస్తున్న దృశ్యం

**యాడికి, జనవరి 23 ప్రభాతవార్త**

మండలంలోని వేములపాడు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం నూతన తరగతి గదులను అజార్ పవర్ సిఎస్ఆర్ డ్రీమ్ సభ్యులు మాన్సీ మిశ్రా, గోపిభరత్‌కుమార్‌రెడ్డి, అమృత్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. తమ సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 30 లక్షల రూపాయలతో తరగతి గదుల నిర్మాణంతో పాటు ఐరన్ గ్రిల్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఫర్నీచర్ గ్రీన్ బోర్డ్స్, టాయిలెట్లు, తదితర సదుపాయాలను కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాశెప్ప, సర్పంచు ఓంకారమ్మ, ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, గ్రామపెద్దలు రామచంద్రారెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

**యల్లనూరు, జనవరి 23 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర విద్య, ఐటిశాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల కన్వీనర్ మాట్లాడుతూ నారా లోకేష్ ఇంకా ప్రజల మన్ననలు పొందుతూ మంచి ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, సదాశివారెడ్డి, మోహన్‌నాయుడు, వీరభూషణ్, అంజన్‌కుమార్‌రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## తక్కళ్లపల్లిలో పశువైద్య శిబిరం



రైతులకు అవగహన కల్పిస్తున్న దృశ్యం

**పుట్లూరు, జనవరి 23 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ఈనెల 20వతేదీ నుండి మొదలైన పశువైద్య శిబిరాల కార్యక్రమం గురువారం మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో నిర్వహించారు. పుట్లూరు. యల్లనూరు మండలాల అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి) డాక్టర్ మురళీకృష్ణ, పుట్లూరు పశువైద్యాధికారి డాక్టర్ నాగసువర్ణ ఆధ్వర్యంలో మూగజీవాలకు నట్టల నివారణ మందులు తాగించారు. చూడి పశువులను పరిశీలించారు. కృత్రిమ గర్భదారణ చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్లు, గోపాల మిత్రలు, పాడి రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన సిడిపిఒ

**పుట్లూరు, జనవరి 23 ప్రభాతవార్త**

మండలంలోని కడవకల్లు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాన్ని గురువారం ఐసిడిఎస్ సిడిపిఒ భారతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడి సెంటర్ రికార్డులను తనిఖీ చేశారు. పిల్లల హాజరు శాతం పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. పిల్లలు క్రమం తప్పకుండా కేంద్రానికి వచ్చేలా చూడాలని ఆమె సిబ్బందికి తెలియచేశారు.



అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సిడిపిఒ

## ప్రమాణం చేయండి..ప్రమాణాలు పాటించండి..!

- రవాణాశాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన
- రహదారి భద్రతపై డీటీసీ ప్రత్యేక చొరవ



ప్రమాణం చేస్తున్న వివిధ వర్గాల చోదకులు

**తాడిపత్రి, జనవరి 23, ప్రభాతవార్త**

రహదారి మార్గదర్శకాలను అనుసరిస్తామని ప్రతి చోదకుడు ప్రమాణం చేయాల్సిన అవసరం ఉందని,దానికి అనుగుణంగా ప్రమాణాలు పాటించడం కూడా తప్పనిసరి అని డీటీసీ వీరరాజు పేర్కొన్నారు. ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ ఆవరణంలోనూ, తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాలలోనూ రహదారి భద్రతపై తమ సిబ్బందితో కలసి విస్తృత అవగాహన కల్పించారు. అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న వాహనాల చోదకులకు కంటి పరీక్షలతో పాటు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. రోడ్డు భద్రతను విధిగా పాటిస్తామని వారితో ప్రమాణం చేయించారు. తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాలలోని యువతకు రహదారి భద్రతా ప్రమాణాలను వివరిస్తూ, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఎంత ప్రమాదకరమో, ఎదుటి వారికి ఎంత ప్రాణాంతకమో విశదీకరించారు. నిర్దేశించిన వయసు పరిమితి దాటని వారు వాహనాలను నడిపి ప్రమాదాలకు కారణం కావద్దని, కన్నవారికి, ఎదుటి వారికి కన్నీటిని మిగల్చవద్దని డీటీసీ సూచించారు. అనంతరం జాతీయ రహదారిపై ప్రమాద కారక ప్రదేశాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. చోదకులు ముఖ్యంగా యువతకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా రవాణా శాఖ చొరవ తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీసీ వెంట ఎంవీఐలు రాజగోపాల్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## అవినీతి స్తంభాలాటపై అధికారుల విచారణ



విచారణ చేపట్టిన ఏడీఈ ప్రభాకర్‌రావు

**తాడిపత్రి, జనవరి 23, ప్రభాతవార్త**

**వార్త ప్రభావం**

విద్యుత్తు శాఖలో మరీ ప్రధానంగా యాడికి మండలంలో చోటు చేసుకుంటున్న అవినీతి, అక్రమాలపై విద్యుత్తు ఉన్నతాధికారులు ఎట్టకేలకు దృష్టి సారించారు. గురువారం వార్త పత్రికలో 'విద్యుత్తు శాఖలో అవినీతి స్తంభాలాట' శీర్షికన వెలువడిన కథనానికి అధికారులు స్పందించి ఏడీఈ ప్రభాకర్‌రావుతో విచారణ చేపట్టారు. పెద్దపేట వద్ద సీనియారిటీ లేకనే ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రికను ఆయన పరిశీలించారు.అదే గ్రామంలో డీడీ చెల్లించి ఏడాదిగా ఎదురుచూస్తున్న మహమ్మద్ రఫీ అనే రైతును ఆయన విచారించారు. సీజీఆర్ఎఫ్ వరకు ఫిర్యాదు వెళ్లిన పచ్చారుమేకలపల్లి దారిలోని విద్యుత్తు లైను పెండింగ్ పనులను, ఏడాదికి పైగా వేదిస్తున్న వేదవతి నాగేంద్ర అనే రైతు సమస్యను ఆయన పరిశీలించారు.కొందరు బాధితులతో వాంగూల్మం నమోదు చేసుకొని ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఏడీఈ తెలిపారు. ఉన్నతాధికారుల విచారణతోనైనా తమ సమస్యలకు సత్వర పరిష్కారం లభించనుందేమో అనే ఆశాభావాన్ని బాధితులు వ్యక్తం చేస్తున్నారు.

## దివ్యాంగుల ఫించన్లను తొలగిస్తే ఊరుకోం



వైసిపి జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు ఉపేంద్రగౌడ్

**యాడికి, జనవరి 23 ప్రభాతవార్త**

దివ్యాంగుల ఫించన్ల పునఃపరిశీలన పేరుతో ఫించన్లను తొలగిస్తే ఊరుకోబోమని అనంతపురం జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు ఉపేంద్రగౌడ్ అన్నారు. గత తమ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 8.20 లక్షల దివ్యాంగులకు సదరన్ క్యాంపు ద్వారా సర్టిఫికెట్లు మంజూరు చేయించి సామాజిక ఫించన్లను అందచేశారని వీటిని తగ్గించే కార్యక్రమంలో భాగంగానే ప్రస్తుత ప్రభుత్వం పునఃపరిశీలన కార్యక్రమానికి తెరలేపిందని ఆయన పేర్కొన్నారు. మంచానికి పరిమితమైన కదలలేని స్థితిలో వున్న వున్న దివ్యాంగులకు ఫించన్లు ఇటీవల ఇంటింటికి వెళ్లి పునఃపరిశీలన చేయడంతో ఏళ్ల తరబడి ఫించన్లు పొందుతున్న కదలదేని స్థితిలో వున్నటువంటి ఫించన్‌దారులు తమ ఫించన్ వుంటుందా ఊడుతుందో తెలియక ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పుడు 6 వేల ఫించను పొందుతున్న దివ్యాంగుల ఫించన్లను గురువారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి అధికారులు నిర్ణయించడంతో వీరిలో కూడా ఆందోళన మొదలైందన్నారు. అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన పరిశీలన కేంద్రాలకు వచ్చి తనిఖీలు చేయించుకోవాలని చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎంతో మంది శారీరక వికలాంగులు తమంతట తాము ఈ కేంద్రాలకు చేరుకోవడం ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్నదని పేర్కొన్నారు. అలాగే మానసిక వికలాంగులను సైతం కేంద్రాలకు తీసుకరావడం చాలా కష్టమన్నారు. ఈ ప్రక్రియ వికలాంగులకు అన్ని విధాల బాధించేదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో అర్హత వున్న వికలాంగుల ఫించన్లు తొలగిస్తే పార్టీ తరుపున పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ప్రకటించారు.

## అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో రోడ్డు భద్రతా వారోత్సవాలు



మెడికల్ క్యాంపును ప్రారంభిస్తున్న దృశ్యం



డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న అనంతపురం జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ వీర్రాజు

**తాడిపత్రిరూరల్, జనవరి 23 ప్రభాతవార్త**

మండలంలోని భోగసముద్రంలోని అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో గురువారం రోడ్డు భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డ్రైవర్స్ మెడికల్ క్యాంపును అనంతపురం జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ వీర్రాజు ప్రారంభించారు. డ్రైవర్లకు రోడ్డు భద్రత, హిట్ అండ్ రన్ కేసుల్లో కాంపిజేషన్ స్కీం గురించి అవగాహన కల్పించారు. అనంతరం తాడిపత్రి మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు, రాజగోపాల్ పాల్గొన్న డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్టర్లతో రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ ప్రతినిధులు అంజన్‌ప్రకాష్, చంద్రకాంత్, కంపెనీ డాక్టర్లు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన చెరుకూరి గంగులయ్య

**తనకల్లు, జనవరి 23 ప్రభాతవార్త:**



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న చెరుకూరు డాక్టర్ గంగులయ్య

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ మరియు జౌళిశాఖ మంత్రివర్యులను కలిసిన తనకల్లు మండలంలోని మారుకూరువార్డ్లుల పల్లికి చెందిన చెరుకూరి గంగులయ్య శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు డాక్టర్ చెరుకూరి గంగులయ్య మరియు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా సెక్రటరీ కోటకొండ కృష్ణప్పలు మంత్రివర్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎసీన్ట విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు డాక్టర్ చెరుకూరి గంగులయ్య, మానవహక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా సెక్రటరీ కోటకొండ కృష్ణప్ప, హెచ్‌ఆర్‌సిసిఐ జాయింట్ సెక్రటరీ గొల్లపలిన్ల నాగేంద్ర, సభ్యుడు లక్ష్మీనారాయణ, సభ్యులు ఏజి నాగరాజు, సభ్యులు ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు



సుభాష్‌చంద్రబోస్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**ముదిగుబ్బ, జనవరి 23 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను ముదిగుబ్బలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక బస్ షెల్టర్‌లో జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వెంకటరమణతో పాటు మండలంలోని అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి, సిపిఐ, కాంగ్రెస్, జనసేన, బిజెపి పార్టీల నాయకులు పాల్గొని సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం భారతదేశానికి స్వాతంత్ర్య సమయంలో సుభాష్‌చంద్రబోస్ పోరాటపటిమను కొనియాడారు. సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, మండల టిడిపి క్లస్టర్ తుమ్మల మనోహర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం తీసుకరావడంలో ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు రమణ, టిడిపి నాయకులు రంగనాయకులు, మహబూబ్‌పీరా, హోటల్ రామయ్య, రామకృష్ణ, డిష్ రామాంజి, అమిలిలేని రామాంజి, మహిళా నాయకురాలు రాధమ్మ, పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ముదిగుబ్బ, జనవరి 23 ప్రభాతవార్త**



కేట్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తెలుగుదేశం పార్టీకి ఎంతో దోహదపడిందని నాయకులు కొనియాడారు. వైసిపి ప్రభుత్వం పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటన్నింటిని తిప్పికొట్టి తన లక్ష్యాన్ని నెరవేర్చుకుని తిరిగి తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెచ్చిన ఘనత నారా లోకేష్‌దేనని వారు కొనియాడారు. భవిష్యత్తులో నారా లోకేష్ కష్టాన్ని తగ్గ ఫలితంగా ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్, ఉత్తమనాయుడు, నారాయణస్వామి, నాగులగుబ్బల శేఖర్, మహబూబ్‌పీరా, రామాంజి, నరసింహులు, రంగనాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పంచరత్నమ్మకు జాతీయ అవార్డు

**నల్లచెరువు , జనవరి 23, ప్రభాత్తవర్త**

నల్లచెరువు మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ జాతీయ అవార్డుకి ఎంపికైనట్లు డిఎల్పిఓ అంజినప్ప తెలిపారు ఈ సందర్భంగా గ్రామ సచివాలయం 1. నందు పంచాయతీ కార్యదర్శి నరేష్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డి ఎల్ పి ఓ అంజినప్ప. మండల ఎంపీడీవో రఘునాథ్ గుప్త. ఈ ఓ ఆర్ డి శకుంతల. హాజరయ్యారు ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ. ఈనెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగే సభకు రాష్ట్రపతి శ్రీ సత్య సాయి జిల్లా నల్లచెరువు మండలానికి చెందిన సర్పంచ్ పంచరత్నమ్మను. ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు కదిరి నియోజకవర్గం లో నల్లచెరువు మండల మేజర్ పంచాయతీ లోని గ్రామ స్వరాజ్య గ్రామ పరిపాలన గ్రామపంచాయతీ విధానంలో ఒక గొప్ప మైలు రాయిగా మండల సర్పంచ్ పంచరత్తమ్మ కు జాతీయ అవార్డు ఎంపిక కావడం మన సత్య సాయి జిల్లాకే గర్వకారణమని. మేజర్ పంచాయతీలో డంపింగ్ యార్డ న్యూ మోడల్ గా తయారు చేసినందుకు చెత్త నుంచి సంపద తయారు చేయడం విషయంలో చొరవ తీసుకొని వానపాముల ఎరువులు తయారు చేసి రైతులకు వాటిని అందజేయడంలోనూ నీటి సమస్యను తలెత్తకుండా గత 4 సంవత్సరాలుగా జాగ్రత్త తీసుకోవడం వంటి అనేక కార్యక్రమాలు చేయడం వలన ఈ అవార్డుకున ఎంపిక కావడం జరిగింది. ఈవార్డును ప్రధానం రాష్ట్రపతి ద్రౌపతి . చేతుల మీదుగా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొన్న సి.ఐ.

**నల్లచెరువు, జనవరి 23, ప్రభాత్తవర్త**

నల్లచెరువు మండల కేంద్రంలోని గురువారం భగత్ సింగ్ ఆటో యూనియన్ మ్యాక్సీ ఓనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ రోడ్డు భద్రత వార్షికోత్సవాలు నిర్వహించారు. ఈ రోడ్డు భద్రత ఉత్సవాలకు కదిరి సిఐ వరప్రసాద్ హాజరయ్యారు ఇందులో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ నుండి గీతా మందిరం వరకు సీఐ వరప్రసాద్, ఎస్సై మక్బూల్ బాషాల కు పూలవర్షంతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక రోడ్డు భద్రత వార్షికోత్సవాలను ఒక వేడుకగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే డ్రైవింగ్ లైసెన్సులకు అర్హులని పేర్కొన్నారు.మోటార్ సైకిల్ నడిపేవారు హెల్మెంట్ తప్పని సరిగా ధరించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో యూనియన్ అధ్యక్షులు అబులు హుస్సేన్. ఉపాధ్యక్షుడు. కాజా మొద్దీన్ మరియు మ్యాక్సీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**తలుపుల, జనవరి 23 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బస్టాండ్ మూడు రోడ్ల కూలీలు వద్ద సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా,నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు..మీ రక్తాన్ని నాకు ధార పోయండి,నేను మీకుస్వాతంత్ర్యాని ఇస్తాను స్వాతంత్ర్యాభిలాషి,గట్టి పోరాటపటిమ కలిగిన నాయకుడు, జాతీయ ప్రణాళికా సంఘ రూపకర్త, నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి సందర్భంగా వారి సేవలను గుర్తుచేసుకుంటూ అంజలి ఘటి స్తున్నా రు.వారి పోరాట పటిమను గుర్తించి ఆ మహా నీయుడికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల రాముడు కిట్టు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఓబుళదేవరచెరువు , జనవరి 23, ప్రభాత్తవర్త**



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలను గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కొండకమార్ల, మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పునరఃవైభవానికి వివిధ కార్యక్రమాలు చేపట్టి, రాష్ట్ర వ్యాప్తంగా శంఖారావం పేరుతో సుధీర్ఘ పాదయాత్రతో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నారా లోకేష్ కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, జడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జెరిపిటి అంజనప్ప, ఎంపిటీసీ శ్రీనివాసులు, మాజీక్ ఆప్సన్ నిజాముద్దీన్, హిందూపురం పార్లమెంట్ రైతు కోఆర్డినేటర్ డా,, జాకీర్, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, శంకర్,శాన్ వాజ్,డీలర్లు గంగాద్రీ, శాముస్, పిల్డ్ అసిస్టెంట్ రామాంజి,శ్రీనివాసులు, చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి మొక్కలు ధ్వంసం

**ఓబుళదేవరచెరువు, జనవరి 23, ప్రభాత్తవార్త**



ధ్వంసం అయిన మొక్కలను చూపిస్తున్న బాధిత రైతు

మండల పరిధిలోని గౌనిపల్లి గ్రామానికి చెందిన చంద్ర, నాగరాజు అనే రైతులు గుర్తు తెలియని వ్యక్తులు మామిడి మొక్కలను ధ్వంసం చేసారని గురువారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధిత రైతులు ఫిర్యాదులో పేర్కొన్న మేరకు ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన మామిడి పండ్ల మొక్కలను పెంచి పోషిస్తున్నా మన్నారు. 2.5 ఎకరాల్లో దాదాపు 60 కి పైగా మేలు రకం వం గడాలను పెంచుకుంటున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని సహకారం చేసేందుకు వాటికి ఎరువులు నీటి వసతి కల్పించి వాటిని కన్నబిడ్డల్లా సంరక్షించుకుంటున్నామన్నారు. అయితే ఈరోజు ఉదయం పొలంలోకి వెళ్లి చూడగా అన్ని నేలకొరిగి పడిపోవడంతో నిర్ఘాంత పోయామన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తమ ఎదుగుదలను జీర్ణించుకోలేని వ్యక్తులే ఇలాంటి ఘాతకానికి పాల్పడి ఉంటారని, వారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం అందజేత

**నంబులపూలకుంట, జనవరి 23 ప్రభాతవార్త**



గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం అందిస్తున్న వైఎస్‌ఆర్‌సిపి నాయకులు

మండలంలోని ధనియాని చెరువు గ్రామంలోని హరిజన వాడలో వైఎస్‌ఆర్ సిపి నాయకులు తిమ్మయ్య మనవడు నరసింహులుకి ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న వైఎస్‌ఆర్‌సిపి నాయకుడు యువ పారిశ్రామిక వేత్త పెడబల్లి హరీష్‌రెడ్డి 10వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి 10వేలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. మిగతా వైఎస్‌ఆర్‌సిపి నాయకులు అందరూ కలిసి గురువారం గాయపడిన యువకుడికి రూ.25వేలు ఆర్థిక సాయం అందించినట్లు మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సిపి నాయకులు రాఘవయ్య, ఆదిరెడ్డి, జేసిఎస్ కన్వీనర్, అల్లా బక్స్, చెన్నకృష్ణారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మహమ్మద్ అనీఫ్, సిద్దారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, జనవరి 23 ప్రభాతవార్త**

ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అని అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ జనార్ధన్ గౌడ్ సూపర్‌వైజర్ సుధాకర్‌యాదవ్ తెలిపారు. సహాయక గ్రూపు మహిళలకు సాయంత్రం పూట ప్రభుత్వం ఉచిత విద్య నేర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం వెలుగు ఆఫీస్‌లో ఉల్లాస్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొదుపు సంఘాలలో ఉండి ఇప్పటికీ చదువు నేర్చుకొని మహిళలకు ఉల్లాస్ విద్య ద్వారా అక్షరాస్యులు కావాలని పొదుపు సంఘాల మహిళలకు తెలియజేశారు. ఇల్లాలు విద్యా వంతులైతే ఇంటితోపాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని తెలియజేశ్వారు. మండలంలో మొదటి విడతగా 1650 మందిని అక్షరాస్యులను చేయడమే లక్ష్యమని సభ్యులకు తెలియజేశారు. ఈఓఆర్‌డి మాధవరెడ్డి మాట్లాడుతూ.. బ్యాంకులకు వెళ్లేటప్పుడు నమోదు లావాదేవీలు చేసేటప్పుడు మహిళలకు చదువు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఏపిఎం వెంకటనారాయణ మాట్లాడుతూ.. డిజిటల్ లావాదేవీల పట్ల పొదుపు సంఘాల మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు, ఆనిమేటర్లు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రం ఆకస్మిక తనిఖీ

**నల్లచెరువు, జనవరి 23, ప్రభాత్తవర్త**

మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంను గురువారం కదిరి డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్ర ఆకస్మికతనికి నిర్వహించారు. ఇందులో భాగంగా ఉప కేంద్రంలోని అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామాలలో పాఠశాలల్లో జరుగుతున్న సర్వేలపై ఆరా తీశారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా రిజిస్టర్లను తప్పనిసరిగా పొందు పరచాలని చూపించారు. అనంతరం ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిని కల్పన రెడ్డి ఏఎన్ఎం సరస్వతి, ఎం ఎల్ హెచ్ పి శ్రావణి .ఆశా కార్యకర్తలు తగర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్తతో సంపద కేంద్రాన్ని పరిశీలించిన డిఎల్పిఓ అంజనప్ప, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా.

**నల్లచెరువు , జనవరి 23, ప్రభాత్తవర్త**

నల్లచెరువు మండల కేంద్రంలోని. గురువారం సహజ ఉత్పత్తుల కేంద్రాన్ని. డి ఎల్ పి ఓ అంజనప్ప ఎంపీడీవో రఘునాథ్ గుప్తా. ఈ ఓ ఆర్ డి శకుంతల. హాజరై డంపింగ్ కేంద్రాన్ని పరిశీలించారు పంచాయతీ కార్యదర్శి నరేష్ .సర్పంచ్ పంచరత్నమ్మ. చొరవతో నూతన హంగులతో మోడల్ గా రూపు దిద్దారు ఈ సందర్భంగా చెత్తతో సంపద తయారీ కేంద్రం నకు. రైతుల సహజ ఎరువులకు అనుగుణంగా 150 కేజీల వానపాములను అనంతపురం జిల్లా నుండి ప్రత్యేకంగా కొనుగోలు చేసి నల్లచెరువు సహజ ఉత్పత్తుల కేంద్రానికి వానపాములను అధికారులతో వానపాములను వదిలారు. పొడి చెత్త తడి చెత్త ఉత్పత్తులు అభివృద్ధి చేయాలని, అధికారులు తెలిపారు.

